వద్యం త్రాస్తు నీవు గ్రహించు చేస్తే।

రాజకీయమెక్కువైనది
వాదవాదనలెరిగి వృద్ధనామం తెచ్చి
పాటైపోతది రేపు
వారిబిడ్డ మాతపుంచె వచ్చెదుకీలే।

మరకుపోతివుంది, మందుగుండు పేలింది
కల్లమూసుకుంది కాకిరెట్ట
మయ్యిమూడు నెలలుగానూ లేకెట్టి
తప్పు మీదిగాదు తరతరాలు।

ప్లేటు మార్చేయి

పెద్దపెద్దలంతు ప్లేటుమార్చేస్తుంటె
చిన్నచితకల తిరిగి
తంగుమాళ్ళలు వె రాలే వృద్ధైవ
యూదివాళ్ళా పెత్తెదేకటోవు

అయిపోయింది సైకు అస్తమానమైంది
కొనసాగుచున్న, హైకోర్టు, హాకి
గడ్డ కవిరి అర్ధమర్ధం లేసేము
మర్మమర్మములకు మాత్రలేదు.

సురేష్‌కుమార్ - పద్మిని

ప్రొద్దున్నే లేచినంటా
ముద్దులొలుకుతాయి ఆశీమాట్లాడంటా
యుద్ధకు ఎమ్మెంటా
పద్మినీ వాయాంపె కందవద్యమనంటూ।

సురేఖ

చెల్లి సురేఖ। నీదా
పెళ్ళికి రాలేకపోయ్యా పెద్దోన్నైనా
బిల్లెకి లద్దు, కాంగ్రెసు
వల్లెటూరికెవరికి నాకు ప్రాప్తంలేదు।

కాక్స క్రమముగా యుద్ధప్రాతిపదికపైన జరిపించాలని కలెక్టరుగారికి జిల్లాస్తేశారు. శ్రీ ఏ. జనార్ధనరెడ్డి స్వాగతం, వందన సమర్పణ గావించారు.

ఆత్మకూరు టీచర్లు

ఆం. ప్ర. టీచర్స్ ఫెడరేషన్ ఆత్మకూరు సమితి శాఖ సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ ఏ. హెచ్. ప్రసాద రావు అధ్యక్షత వహించారు. శ్రీ జి. లక్ష్మణరావు శ్రీ కె. పార్థసారథిశర్మ శ్రీ కె. వంశీ మాట్లాడారు. సమితి టీచర్ల పే ఫిక్సేషన్ 15 రోజుల్లోగా చేయాలని అభిప్రాయం ఇచ్చారు.

ఆత్మకూరు కరెంటు అలసత్వం

ఆత్మకూరు పంచాయతీ వీధిదీపాలు సరిగా వెలగటంలేదట; మంచినీటి పథకానికి మోటారు బిగించి, కరెంటు కోసం దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్నా అతీగతీ లేదట. పంచాయతీ పెద్దలు, అధికార్లు ఆందోళన చెందుతున్నారు.

మంచినీటి పథకానికి అవసరమైన పెరిగే, అది సరిగా పనిచేయటంలేదని మోటారు బిగించారట దానికి నీరు కరెంటివ్వలేదు. వీధిదీపాలు వెలగటం లేదని చెప్తే, హెల్పరు మరమ్మతు చేయటంలేదట.

కరెంట్ సహకారసంస్థ ఎం. డి. రాజకీయ కారణాంలో ఈ అలసత్వం చేస్తున్నారని ఒక అభిప్రాయం, ఎండిగారూ! ఇది మీకు తగదు, తక్షణం వారికి కరెంటివ్వండి।

కొవ్వూరుపాడు నిందితుల అరెస్ట్

ఆత్మకూరు తాలూకా కొవ్వూరుపాడులో వెంకాయి సుబ్బారాయుడు అనే రైతును హత్యచేసిన కేసులో నిందితులను 25 తేదీ పోలీసులు అరెస్టు చేశారు. వారిపేర్లివి— మొద్దూరి అంకయ్య, మొద్దూరి పద్మయ్య, మొద్దూరి వెంకటేశ్వర్లు, మొద్దూరి వెంకటసుబ్బయ్య, మొద్దూరి రమణయ్య.

ఆత్మకూరు బస్సు కండక్టర్‌పై దౌర్జన్యం

నెల్లూరునుండి సంగం వెళ్ళే ఆర్ టి సి బస్సు కండక్టర్‌పై 21 తేదీ ఉదయం, ఆత్మకూరులో షేక్ బషీర్ అనే యువకుడు చేయిచేసుకుని, దౌర్జన్యం చేశాడట. అంతకు క్రితంరోజు బస్సులో ప్రయాణించిన తన బంధువు పట్ల అమర్యాదగా ప్రవర్తించాడనే కోపం బషీర్ దౌర్జన్యానికి కారణమట, పోలీసులు అతన్ని వెంటనే అరెస్టుచేసి, రిమాండుకు పంపారు.

—

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	40-00
ఆరు నెలలకు	20-00

సంచాంగం

జ్యేష్ఠకార్తె

2-12-85 తేదీ సోమవారం రాత్రి 7-10 గంటలకు జ్యేష్ఠకార్తె ప్రవేశం.

నవంబరు తిథి

30 శని తదియ రా 9-38 గం వ.

డిశంబరు తిథులు

1 ఆది	చవితి	రా 10-24	గం వ
2 సోమ	పంచమి	రా 10-55	గం వ
3 మంగళ	షష్ఠి	రా 10-38	గం వ
4 బుధ	సప్తమి	రా 10-01	గం వ
5 గురు	అష్టమి	రా 8-54	గం వ
6 శుక్ర	నవమి	రా 7-28	గం వ

—విమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

Notice

Southern Trades Corporation, Nellore, appoint Sri B. Raghavachary, advocate to hold an enquiry in to the charges against Sri C Rosiah on the following charges.

1. He misappropriated an amount of Rs.6333.57ps of the company
2. He obsconded from the duty after the expiry of the leave he has applied for 'from 1-3-85'

The enquiry will be conducted at the S.T.C. Petrol Bunk, opp. Madras Bus stand Nellore, on 7-12-85 and 8-12-85. Sri C. Rosiah is requested to meet the enquiry officer and obtain all the information with regard to the enquiry.

Abdul Latheef Khan
M/s, Southeren Trades Corporation – Nellore
24-11-85

గూడూరు వార్తలు

(5 వ పేజీ కొరవ)

అన్న ఓ వంద రోజులకి పేం మంది పేదలకు అన్నదానం చేశారు. ఎంగ్ ముస్లింలోకం ఆధ్వర్యంలో జరిగిన ఈ అన్నదానానికి, కార్యకర్తలు- జాకీర్, షిహాబ్, జిలాని, మొబీన్ అస్కాయిల్, సబీర్; నాయకులు- శ్రీ మహబూబ్ గౌస్ మొహిద్దీన్.

గూడూరు ముత్యాలమ్మకు చెరవిముక్తి

దురాక్రమణదారుల చెరలో, బందీగా వుండిన గూడూరు గ్రామదేవత ముత్యాలమ్మకు, జిల్లాకలెక్టర్ శ్రీ వెంకటరమణ విముక్తి కల్గించారు.

ఈ విగ్రహాన్ని చుట్టూ 30 సంవత్సరాల నుండి అంగళ్ళుకట్టి వ్యాపారంచేసుకుంటుండినారట. పాపం ముత్యాలమ్మ దేవ దేవత్రికెవర దిక్కు దిక్కు మంటూవుండేది. కలెక్టర్ వారంతో ఆ అంగళ్ళన్నీ తీసివేశారు. ఇప్పుడు విగ్రహం వెలుగులోకి వచ్చింది. మునిసిపాలిటీకి 30 ఏళ్ళ తర్వాతయినా వివ్రద మెలుకువ రావటం సంతోషమేకదా!

"అన్నమయ్య"తో బాలమురళి

2 తేదీ గూడూరులో డాక్టర్ వై. వి. ప్రభాకరరెడ్డి అధ్యక్షతన విఖ్యాత గాయకుడు శ్రీ బాలమురళీకృష్ణకు సన్మానం జరిగింది.

సభలో ఏపి డైరెక్టర్ శ్రీ వి. ఎస్. రావు మాట్లాడుతూ బాలమురళి నటించే త్వరలో తాను 'అన్నమయ్య' చిత్రం తీయగలవన్నారు; బాలమురళి అందుకు తన సంసిద్ధతను ప్రకటించారు; శ్రీమతి బాలమురళి సతీమణి సభలో ప్రసంగించింది.

'అన్నమయ్య' చిత్రానికి గూడూరులో అంకురార్పణ జరిగినట్లనుకోవచ్చునా?

గూడూరు స్టేషన్‌కు విచారణ కౌంటర్

గూడూరు రైల్వేస్టేషన్‌లో, రాత్రి పగలు పనిచేసే విచారణ కౌంటర్ ఒకటి ప్రారంభించాలని, పార్లమెంట్ సభ్యుడు శ్రీ పుచ్చలపల్లి పెంచలయ్య కేంద్ర రైల్వేమంత్రికి ఒక లేఖ వ్రాశారు.

గూడూరు స్టేషన్‌నుండి నిత్యం 60 వేల టిక్కెట్లు, వివిధ ప్రాంతాలకు అమ్ముడుపోతున్నాయని, తిరుమలకు పోయే జంక్షన్ కావటం, మైకా, నిమ్మకాయలు, సిరామిక్, గ్లాస్ పరిశ్రమలకు కేంద్రం కావటంవల్ల ఎప్పుడూ స్టేషన్ ప్రయాణీకులతో కిటకిటలాడుతుంటుందని, అందువల్ల ఈ సౌకర్యం తక్షణమే కల్పించాలని ఆయన కోరారు.

ఆత్మకూరు

(4 వ పేజీ కొరవ)

సొంగూరులో విద్యుద్దీపాలు

ఆత్మకూరు తాలూకా సొంగూరులో కలెక్టర్ శ్రీ జనార్ధనరావు చేతులమీదుగా విద్యుత్ వెలుగు ప్రారంభితమైంది. ఆ గ్రామంలో వీధిదీపాలు, ఇండ్లలైట్లు ఒక్కసారి వెలిగి దగేరమనిపించాయి. ఈ సందర్భంలో జరిగిన సభలో కలెక్టరు మాట్లాడుతూ విద్యుచ్ఛక్తి సహకారసంఘం చేస్తున్న కృషిని ప్రశంసించారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సుందరరామిరెడ్డి ఉపన్యసించారు...

తమిళనాడు తుఫాను బాధితులకు తెలుగు నిర్మాతల విరాళం!

మహారాష్ట్ర గవర్నర్ అయ్యాక శ్రీ కోన ప్రభాకరరావు మొదటిసారి మద్రాసు వస్తున్నప్పుడు కళాకారుడిగా, రాజకీయ నేతగా, మంచి వ్యక్తిగా ఏర్పాటు అభినందన సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఎం.ఎస్. రెడ్డికి; వనిలోవనిగా ఆయన చేత తమిళనాడు తుఫాను పీడితులకు విరాళం ఇప్పిస్తే బావుంటుందని అనిపించింది. ఏకాయెకిన ఎం.ఎస్. రెడ్డి తెలుగు నిర్మాతలందరినీ కలుసుకుని లక్ష రూపాయలదాకా సేకరించింది. శ్రీ కోన ప్రభాకరరావు చేతులమీదుగా చెక్కును అందజేశారు. "ఇది మొదటివిడత మాత్రమే. ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ పరిశ్రమ మరి కొంత విరాళాన్నికూడా అందజేస్తుంది" అన్నారు దాసరి. తమాషా ఏమిటంటే ఇది కాంగ్రెసుకి చెందినవారు ఏర్పాటుచేసిన సభ అని పొరబడి, బాలకృష్ణతో చిత్రాలు తీసే నిర్మాతలుగాని, 'తెలుగుదేశం' పార్టీతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంబంధంగలవారుగాని ఈ సభకు హాజరవలేదు. అరోజే మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. తన కుమార్తె వివాహ సందర్భంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.జి.ఆర్.ను స్వయంగా ఆహ్వానించడానికి మద్రాసుకు వచ్చారు. ఆయన తెలుగు చిత్రపరిశ్రమ విరాళం గురించి తెలిసింది. వెంటనే ఆంధ్ర ప్రభుత్వం తరపున ఐదు లక్షల విరాళాన్ని హైదరాబాద్‌కు వెళ్ళాక ప్రకటించారు.

పోటీగా ఎన్. టి. ఆర్. విరాళం

జయసుధకు పెళ్ళి అచ్చిరాలేదా?

జయసుధ బాగా ఆర్జించింది. ఏ పనీ చేయదు. కాని, వివాహ విషయంలో మాత్రం తొందరపాటు ప్రదర్శించింది. ముందు రాజేంద్రప్రసాద్ నే యువకుని నేపథ్యంగా వివాహమాడింది. కానీ దాంపత్యం నిలవలేదు. ఏం మనస్పర్థలు వచ్చాయో ఏమోగాని, ఇద్దరూ విడిగా ఉంటున్నారు. అప్పుడామెకు జితేంద్ర తమ్ముడు శ్రవణ్‌కపూర్ పరిచయమేర్పడింది. మెల్లిగా రాజేంద్రప్రసాద్‌ను తప్పించుకొని, బొంబాయిలో శ్రవణ్‌కపూర్‌ను వివాహమాడింది. శ్రవణ్‌కపూర్ దృష్టి అంతా ఆమె సంపాదనమీదే; ఈ విషయం గురించి ఆమెతో ఎందరో హితవు చెప్పారు. చెవిని పెట్టింది. ఇద్దరూ కలిసి కొంత కాలం కాపురం చేశారు. ఇటీవల ఇద్దరి మధ్య ఏవో గొడవలొచ్చినట్లు కొందరు చెప్పుకుంటున్నారు. ఆ మనస్పర్థలవల్లే మనశ్శాంతి లేక జయసుధ ఈమధ్య తన ముఖంలోని గ్లామర్‌ను పోగొట్టుకుంది. ఇక తలో నే శ్రవణ్‌కపూర్‌కు కూడా తెలిసొచ్చేవిధా ఎవరూ అర్థంచేసుకోలేదు; తొందరపడి మళ్ళీ మూడవ సారి అలాంటి పొరపాటు చేయకుండా ఉంటేనే పటిగా ఆమె మనుగడ సార్థకమని ఆమె శ్రేయోభిలాషులు కొందరి అభిప్రాయం.

మందాకినిలా మనతారలు

"రామ్ తేరీ గంగా మైలీ" చిత్రం రాజ్‌కపూర్ పరిచయం చేసిన వరికొత్త తార మందాకిని ఓ చంటిపాపకు పాలిస్తున్న దృశ్యం పెద్దవారిని తత్తరకు గురిచేసింది. అది ఒక ఆకర్షణగా భావించిన కొందరు తెలుగు దర్శక నిర్మాతలు తమ చిత్రాలలో హీరోయిన్లను అలా చంటిపాపకు పాలిచ్చే సన్నివేశాలను బలవంతంగా చొప్పించడానికి సిద్ధపడుతున్నారట. ఇందుకు కొందరు తారలు సమ్మతించవచ్చు; సమ్మతించకపోవచ్చు. కాని, తెలుగు సినిమాలను ప్రేక్షకులు భూతద్దంతో చూస్తారుమరి!

కొన్నిచిత్రాల పేర్లు

ఇటీవల దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్యమండలిలో రిజిష్టర్ అయిన కొన్ని చిత్రాల పేర్లు: దీప్‌శిఖ పిక్చర్స్ మరో రావణాసురుడు, విజయసారథి ఫిలిమ్స్ రాంబాబా, బాలాజీ ఆర్ట్ క్రియేషన్స్ శివుడే శంకరుడు, కల్యాణీ మూవీ ఆర్ట్స్ రాక్షససంహారం, ఒలింపిక్ మూవీ క్రియేషన్స్ పేరుకి రాముడు బుద్ధికి కృష్ణుడు, కాకతీయ ఫిలిమ్స్ తేగ ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పల్లెటూరు, జ్యోతి ఆర్ట్ క్రియేషన్స్ చట్టాయి సర్మ ప్రియ క్రియేషన్స్ పట్నంలో కిష్టయ్య, ఇంటర్నేషనల్ స్టూడ్ ఫిలిమ్స్ సత్యం శివం సుందరం, శ్రవణ్ ఆర్ట్ పిక్చర్స్ ఉషా మూవీస్ టార్జాన్, కవిత క్రియేషన్స్ భామాపతి లక్ష్మీ గణపతి మూవీస్ బంగారుమామ, ఇంటిదొంగ, సొగ్గాడు, అనుపమ క్రియేషన్స్ సి.బి.ఐ. సిక్స్, ఎస్.బి. ఆర్ట్ క్రియేషన్స్ కాంచన అమ్మాయి, ఎ.కె. మూవీస్ ఐ.పి.సి. 302, వి.ఎం.బి. ఫిలిమ్స్ ప్రతీకారజ్వాల, అరబోయిన ఆర్ట్ పిక్చర్స్ కుస్తీ, జి.వి. ఆర్ట్ క్రియేషన్స్ గర్జించిన గంగ, శ్రీ ఫిలిమ్స్ వేటగాడికాడు; ఎస్.బి. ఆర్ట్ క్రియేషన్స్ ప్రేమతీర్థం, ఇంటర్నేషనల్ ఎంటర్‌ప్రైజెస్ మరణ మృదంగం, గిరిజా ఎంటర్‌ప్రైజెస్ మేఘ సందేశ్. విజయవాణి ఆర్ట్ క్రియేషన్స్ మా ప్రేమకథ, ప్రసాద్ మూవీ క్రియేషన్స్ దౌర్జన్యం నాగభూషణ ప్రొడక్షన్స్ దెబ్బకు దెబ్బ, మయూరి ఆర్ట్స్ త్రిమంటలు, శ్రీ గాయత్రి ఆర్ట్స్ అనామిక, వి.వి.ఎస్. ప్రొడక్షన్స్ అడవిమనిషి, సత్యమాత పద్మ పిక్చర్స్ అరణ్యఘోష, విష్ణేశ్వర ఆర్ట్ మూవీస్ యాక్షన్ కింగ్.

విజయశాంతిపై పుకార్లు!

విజయశాంతి తన తండ్రి మరణించినప్పట్నుంచి వేరుగా వుంటోంది. మను ఆర్ట్ ఇంటివద్దనే స్వగృహాన్ని నిర్మిస్తోంది. "పట్టాభిషేకం" చిత్రంలో ఆమె నాయిక, ఆమెకు, ఆ చిత్రదర్శకుడు కె. రాఘవేంద్రరావుకు కొందరు లింకుపెట్టి ఇటీవల విపరీతంగా ప్రచారం చేశారు. ఇద్దరికీ పెళ్ళయిపోయిందని. రాఘవేంద్రరావు సజ్జనుడు, సాత్వికుడు. ఆయన ఇటువంటి పొరపాటు పను లెప్పుడూ చేయడు. అర్థిమంతులందరితో రిజర్వ్‌గాఉండకుండా కాస్తరమువుగా వుంటాడు. అంతమాత్రంచేత గిట్టనివాళ్ళు ఇలాంటి పుకార్లు పుట్టించడమా?

'శ్రీమతిగారు' లో మురళీ మోహన్, జయసుధ

ఎస్. గోపాలరెడ్డికి తాను పట్టిందల్లా బంగారమే!

రైక్యసాహసాలకు భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ ఎస్. గోపాలరెడ్డికి పెట్టింది పేరు. ఇటీవల మద్రాసులో సెటిలైన లేండా వర్షాలు కురిసినప్పుడు కొందరు షూటింగులు రద్దుచేసుకున్నారు. అలాంటి పని చేయలేదు గోపాలరెడ్డి. నవంబర్ 18న మద్రాసులో ప్రారంభంకావలసిన "ముద్దుకృష్ణయ్య" షెడ్యూల్‌ను వృధా చేయక ఆగ్రాటిక్కెట్టే తాతంలో, సాంకేతిక నిపుణులతో రాజమండ్రికి తరలి వెళ్ళి 21 తేదీవరకు అక్కడే చివరి షెడ్యూలును చక్కా పూర్తిచేసుకొని మద్రాసుకు తరలివచ్చారు. బాలకృష్ణ హీరో. కోడి రామకృష్ణ డైరెక్టరు. ఈ చిత్రంకూడా బాగా వచ్చిందంటున్నారు. ఆ తరువాతే నిరుడల మొత్తం మీద గోపాలరెడ్డి దశ బాగుంది. ఆయన పట్టిందల్లా బంగారమవుతోంది.

అయ్యప్పస్వామి మహాత్మ్యం

స్వర్గీయ ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు కుల్లాను దుర్గా నాగేశ్వరరావు ప్రతిభగల దర్శకుడు. ఆయన డైరెక్ట్ చేసిన "సుజాత" చిత్రం విజయవంతమైంది. కలాల ప్రభావంవల్ల సినిమా రంగంలో పైకిరాలేకపోయాడు. ఇప్పుడు

మా మద్రాసు సినీ ప్రతినిధి

దర్శకత్వంలో దాసరి నారాయణరావు 'అయ్యప్పస్వామి మహాత్మ్యం' చిత్రాన్ని నిర్మించడానికి సిద్ధపడుతున్నారు; మోహన్‌బాబు హీరో. దుర్గా నాగేశ్వరరావు చిన్నతనంనుంచి కయ్యాన అయ్యప్ప భక్తుడు. మద్రాసులోకూడా అయ్యప్పస్వామి భక్తుల ఎక్కువయ్యారు. అందుచేత ఈ చిత్రం కూడా విజయవంతమవుతుందని చిత్ర ప్రముఖులు చెప్పుకుంటున్నారు.

—కాలా 11 వ పేజీలో

నెల్లూరు జ్ఞాపకాలు

(2వ పేజీ తరువాయి)

తర్వాత ఒక్కొక్కరుగా పార్టీకంటి దూరం మొదలైంది. ... "మేవాళ్ళు బోతుంటే కొత్తవాళ్ళు వచ్చారు. శ్రీరాములు రెడ్డి ... చారు. మెరికా వెళ్ళి తర్వాత ఐక్య రాజ్యసమితి (U N) లో పనిచేశారు. గంగాధరరావు ... మంచి పేరు సంపాదించి తర్వాత ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టుగా న్యాయమూర్తిగా ప్రఖ్యాతి గాంచినారు.

1948 తర్వాత అంతర్గతంగా ఇది ... హింసాకాండ ఇంక ... చెప్పలేము. కాని ప్రజలు ... గురించి సరిగానే తెలియలేదు. ... ప్రచారం లేదు. ... పార్టీ సభ్యులలో ఒకవిధమైన నిస్పృహ, నిరాశ్యత, విసుగు. ఒక ... పూర్తిగా పోయారు. కొందరు అవకాశవాదులుగా, కొందరు విరుద్ధ ... కొందరు ... వరిశ్రమ ... తీరా ... ఏర్పాటు ... డాక్టర్ రామచంద్రారెడ్డి పార్టీకి దూరంగా పని చేయడం మొదలు పెట్టారు. ఎన్నికలలో ప్రచారం చేయడం ... వైద్యశాల నడుపు ... ఆయన ... మంచి ఆరోగ్యవంతంగా ఉంటున్నప్పటికీ, ఏమాత్రం ... చేయని స్వార్థత్యాగి రామచంద్రారెడ్డి. స్నేహితులు ... ఆయన వైద్యం ... వైద్యశాలనుండి ... మందులు, ... అన్నివిధముల ... చెప్పించి ... ఎలాంటి వైద్య సౌకర్యాలున్నాయో ... సౌకర్యములను ... కట్టుకున్న మహోన్నతుడు. ఆయన మరణించి ... నెల్లూరు జిల్లా ... వచ్చి ఆయన ... జోహార్లు చెప్పారంటే అర్థమేమంటి.

మంత్రి కావలసినవారు గంగా ... కొండయ్య అత్యంత ఒకటి కావలసి ఉండగా, ... గుర్తుంచుకోదగినదే, గింజల జాక్ పాట్ వచ్చింది. కమ్యూనిస్టు ... ఉంటుంది ... అయిందని ... ... వారు "వ్యతిరేకం చేసినా గొప్పవాళ్ళతో కేవలం".

1948 సంవత్సరంలో నెల్లూరు ... ఒక ... అప్పటికి ... కృష్ణారావు. ఆయన ... మంచిగుణం, అతనికి ... (... రాజకీయ శత్రువులు) ... ఒప్పుకొనేవారు. అలాంటప్పుడు ... రాజకీయ ప్రచారంలోనే ... ఆయన ... ప్రమేయం లేదు. కాని పార్టీ ... కాంగ్రెస్ ... కొట్టారు ... సోమరిగా ... లేదు. కాని....... నెల్లూరులో రెడ్డి బలిష్టమైన ... పార్టీ ... ఒక ... విరామం ... అన్నారు ... పాయకులు. ... ఆవాన, ఎక్కడికిపోయో మైపాడునుండి రాజకీయంగా మన్ను ... బాగా ... తెల్లగా మన్నమన్ననగా ... ముఖ్యంగా ... దుర్భుర రామచంద్రారెడ్డిగారిని ...

దుదిసి, ... ఒక ... గాంధీజీ ... మాట్లాడి వారిని ... వచ్చిన తేదీవారు. కావలి ... నెల్లూరు ... పార్టీ ... గొప్పచేత, ... పార్టీకి ... "దుప్పాటి ... నెల్లూరు ... పెద్దపార్టీలో ... విశ్వసించింది. కొత్తకు ... అర్థం మార్చుకుంటే, ... గురించి, "మంచి వాడు ప్రేమికుల పార్టీలో వరలమైనవాడు" అని చమత్కారంగా అన్నారు ఇక్కడ చమత్కారములేదు. నిజములేదు. అటు ... కాంగ్రెసువారు ... రాఘవయ్య ... ఆయన ... నెల్లూరు రెడ్ల గౌరవం ఎట్లాంటిదంటే, ఏ.సి. సుబ్బారెడ్డి ఆయన అనుచరులు, అందరు కాంగ్రెసులో ఉన్న రెడ్డిజాతి మహా ... ఏమాత్రం ... చెయ్య ... ప్రచారంచేసి ఓట్లు వేసి ... గెలిపించారు. ... కమ్యూనిస్టు ... అవకాశం ... ఉన్నారు ... చేయకుండా ... ఎందుకు ... ఇలా ... రాజకీయాలు ... ఎన్ని ... ఎవ్వరికీ ఏ జాతివారికి ఎట్ల మాట్లాడాలో అట్ల మాట్లాడి, ఓట్లు ... ఆకర్షించడం ... మరో ప్రపంచం ... గానో లేక ... అవకాశవాదులుగానో లేక రాజకీయ ప్రేమికులుగానో ... వ్యాపారం (అంటే తెలుగున ఎంత ...) చేసి బాగా సంపాదించారు. ... గొప్ప ... తగలడం ... రాజకీయాలు ...

గారి, కాంగ్రెస్‌పూర్వ వంటివకేశన్ ... డాక్టర్ ఎ. నారాయణరెడ్డి 'తెలుగు సాహిత్యంలో వ్యక్తిత్వం' అనే అంశంపై సమగ్రంగా ప్రసంగించారు,

కవిత్వమంటే అనేకముఖ్యమైన ... గురించి ... స్పష్టంగా వ్యక్తపరిచే ... ప్రాయాలి, అది ... కవియొక్క ... ప్రేరణ కల్గించేదిగా ఉండాలి; వ్యక్తిత అంటే ... కోపం, కొండలా, ... వాటి వెనుక ఉన్న ... తెల్పవలసిన ... వెల్లడించాలి, అన్నారు శ్రీ నారాయణరెడ్డి,

శ్రీశ్రీ వర్షం, గురజాడ కవితలు, ... మంచి, గద్దర్ ... వ్యక్తమయ్యేలాగు ... గుర్తించాలని నారాయణరెడ్డి కోరారు.

ఉపదేశం చేసేది కావ్యమని, ... ఉన్నాయని, అయితే ఈ రెండింటిని సమ్మేళనం ... శ్రీ వంటివకేశన్ అన్నారు. శ్రీ ఇంద్రగంటి ... 'వాల్మీకి' ప్రచురణ ... రెడ్డి ... చేస్తున్న సేవను వివరించారు.

కావలి విశ్వోదయ

(2వ పేజీ తరువాయి)

... మంచి అన్నివిధాలైన ... కల్పించవలసినదని చెప్పారు.

ఈ సందర్భంగా ఏటూరిగా ... ఆర్. వి. ... ఐ. గంగాధర్, సై. ఐ. జ్యోతి (విజయవాడ) డి. నాగమణి (నీరం) ... గోపాలరెడ్డిగారు ... శ్రీ ... రామకృష్ణ ... విశాఖ ... ... ఉత్తమ విద్యార్థికి ... బహుమతి ... చారు.

వంశపారంపర్య ... ఆరోగ్య ... ఒక సాహిత్యసభ జరి ...

నెల్లూరు సంగతులు

(4 వ పేజీ తరువాయి)

వైకుంఠ ఏకాదశి సందర్భంగా, డిసెంబర్ 18 నుంచి రెండు రూపాయల వైకుంఠ దర్శనం, విద్యార్థులకు 10 రూ., సాధారణ భక్తులకు 20 రూ. టికెట్. డి. ఇ. ఒ. శ్రీ వై. సుబ్బారెడ్డి చెప్పారు.

జి. వ.|ఉద్యోగుల క్లబ్ వార్షికోత్సవం

జి. వ. మినిస్టీరియల్ ఉద్యోగుల క్లబ్ వార్షికోత్సవం ఇటీవల జరిగింది. జి. వ. వేర్కూర్ డాక్టర్ వి. హెచ్. రామచెన్నయ్య అధ్యక్షత వహించారు. డి. డి. ఓ శ్రీ హరి, డిప్యూటీ డి. డి. ఇ. శ్రీ రమణారెడ్డి, విద్యాధికారి శ్రీ వి. వీరయ్య, శ్రీ టి. రాధాకృష్ణయ్య, శ్రీ ఎం. రమణయ్య, డి. ఎ. ఆర్. ఒ. శ్రీ వై. రత్నం తదితరులు మాట్లాడారు. వరకట్న నిర్మూలన శ్రీ ఎ. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ రమణ మాట్లాడారు. సంస్థ అధ్యక్షుడు శ్రీ వక్రియాగ వెంకటరావు స్వాగత వచనం చెప్పారు.

కుమారి పద్మజ, లలిత మధు జ్యోతిర్మయి, విశాల, శరత్ చంద్రిక బృందం, జ్యోతి నృత్యప్రదర్శనలో పాల్గొన్నారు. వీరందరూ చిన్నారి పాపలే.

రమేష్ రెడ్డి పాదయాత్ర

అన్ని స్థానాలలోకి రాజకీయం పెద్ద వ్యసనం; ఒకసారి దాని రుచి మరిగితే వదలడం కష్టం. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో నెల్లూరు తెలుగుదేశం అభ్యర్థిగా రాజకీయం చేస్తున్న శ్రీ టి. రమేష్ రెడ్డి ఓటమి చవిచూసినా దాన్ని వదలలేకున్నారు. మొన్నటివరకు తెలుగుదేశం సభ్యత్వమని తిరిగారు; ఇప్పుడు, పాదయాత్రలంటున్నారు.

రమేష్ రెడ్డి నెల్లూరు టౌన్ తెలుగుదేశం కమిటీకి అధ్యక్షుడుగా ఎన్నికైనారట. ఆ సందర్భంగా, పత్రికలవారిని పిలిచి, పార్టీ ప్రచారం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం 29 నుంచి వార్డులవారీగా పాదయాత్రలు జరపటం పెట్టినట్లు చెప్పారు. తెలుగుదేశం కార్యకర్తలు ముందుగా ఇంటింటికెళ్ళి ఆ గృహస్తుల సమస్యలు వింటారట. వాటిని క్రోడీకరించి పాదయాత్రలో అధికారులతో సంప్రదించి, పరిష్కారానికి ప్రయత్నిస్తారట. రోజుకొక్క వార్డు లెక్కన ఈ పాదయాత్ర జరుగుతుందట.

రాము తమ్ముళ్ళు ఎన్. టి. ఆర్. ను కలిసి నెల్లూరు టౌన్ లో మంచినీటి కొరత నివారించడానికి అధికంగా నిధులివ్వాలని, వైపాస్ రోడ్డు పక్కకు చేపట్టాలని కోరామని అందుకాయన అంగీకరించారని చెప్పారు రమేష్ రెడ్డి.

దయానందసరస్వతి గీతాజ్ఞానయజ్ఞం

ఆర్ష విద్యాపీఠానికి చెందిన, స్వామి దయానందసరస్వతి జనవరి 13 నుంచి వారంరోజులపాటు నెల్లూరులో గీతాజ్ఞానయజ్ఞం నిర్వహిస్తారు. "టెస్ట్ అండ్ సెవెన్ ఆఫ్ భగవద్గీత. లెట్ ఎస్సెన్స్ ఆఫ్ వర్స్" అనే అంశంపై ఆయన ప్రవచనిస్తారు. ఈ గీతాజ్ఞానయజ్ఞానికి సహకరించదలచినవారు, భక్తులు శ్రీ ఎం. వి. నారాయణరెడ్డి, 16/838, వెంకటరామపురం, నెల్లూరు, అన్న చిరునామాలో సంప్రదించవచ్చును. —

జై! ఆంధ్ర పార్కు

—జి ఆర్. వేపకొమ్మ

ఎక్కడ అనం చెందు
మల్లారెడ్డి పార్కు!
ఎక్కడ ప్రత్యేకాంధ్ర
కోసం అమరుడైన
పరిపీరం స్మృత్యర్థంగా
వెలసిన జై ఆంధ్రపార్కు!!
ఉన్నవాన్ని పడగొట్టి
లేని అందాన్ని తెస్తారట,
దీంతో అవుతుంది
నెల్లూరు న్యూయార్కు!!!

క్లబ్ కార్యదర్శి శ్రీ పి. రామరామమోహనరావు నివేదిక చదివారు. అధ్యక్షుడు శ్రీ ఎన్. బాలయ్య స్వాగతించారు. శ్రీ కె. కేశవరావు వందనాలు చెప్పారు.

ఈ సందర్భంగా, జి వ. కార్యాలయంలో ఉద్యోగుల డైనింగ్ హాల్ ప్రారంభించారు.

కళాప్రియ నృత్యోత్సవం

కళాప్రియ సాంస్కృతిక సంస్థ, ఇటీవల కస్తూరిబా కళాక్షేత్రంలో అప్పుమా దార్య నృత్యోత్సవం నిర్వహించింది. తిరుపతికోరి, ఇండియన్ దాలే థియేటర్ వారు నృత్య ప్రదర్శన చేశారు. దీనికి సహకరించిన చేసిరి, శ్రీ రమణ ఉత్సవానికి జరిగినదానికు అధిక

17 తేది నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్టేట్ బ్యాంక్ అసోసియేషన్ అధికార్ల సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి టి.ఎ. రామదాసు- చిత్రంలో ఎడమనుండి వరుసగా కుమారస్వామి (కావలి); ఆర్. కృష్ణయ్యశెట్టి (గూడూరు); సూర్యనారాయణ (ప్రెసిడెంట్); సుబ్రహ్మణ్యంరెడ్డి (తిరుపతి); కె.కె. ప్రభాకరరావు (నెల్లూరు); ఎం.వి. ఓబుల్ రెడ్డి (గూడూరు)

మధుమేహం

(4 వ పేజీ తరువాయి)

పీచు ఎక్కువ కల్గిన పదార్థాలను తీసుకుంటూ, నాలుగైదు రోజులుంటే మంచిది. ఈ పీచు పదార్థాల్ని క్రొవ్వును క్రమబద్ధం చేసి, వ్యాధి తీవ్రతను అరికడుతుంది. రక్తంలో ట్రైగ్లిసరైడ్స్ (Trigly Cerides) కొలెస్ట్రాల్ లను పీచుపదార్థాలు నివారిస్తాయి, ఇన్సులిన్ కంటే మెరుగైన పనిచేస్తాయి అనుకూలాలు. వంకాయ, బీర, దొండ, బెండ, చిక్కుడు, పెసర, కంది, మినుము పీచుపదార్థాలు.

మధుమేహంవల్ల శరీరంలో పలు దుష్పరిణామాలు వస్తాయి. అయాసం, పక్షవాతం, రక్తపోటు, గుండెపోటు వంటివే కాక దృష్టిమాంద్యమేర్పడుతుంది. కంటిచూపు పూర్తిగా పోయినా ఆశ్చర్యంలేదు. కిడ్నీల వైఫల్యం, నరాల జబ్బులు వస్తాయి.

మధుమేహ రోగులకు కామవాంఛ క్షీణిస్తుంది, వ్యాధి పెరిగితే, పురుషాంగ స్తంభనం కలగకపోవడం, స్త్రీలలో గర్భస్రావం, కొన్నిసందర్భాలలో నపుంసకత్వంకూడా ఏర్పడవచ్చు, స్త్రీలకు తరచుగా బాధ కలుగుతుంది. అయితే ఇవన్నీ వ్యాధిని ఉపేక్షిస్తే కలిగే సమస్యలే కాని, జాగ్రత్త పడితే వీటిని నివారించవచ్చు.

మధుమేహం చికిత్సకు చాలా సమయం పడుతుంది. అసలు వ్యాధి నిర్ధారణకే కాలం తీసుకుంటుంది. ప్రాథమికంగా మూత్రంలో చక్కెర పోతుందా అన్నది తెలుసుకోవాలి. మూత్రం సాంప్రదాయ పరీక్షించి రక్తంలో గ్లూకోజు మట్టాన్నిబట్టి, వైద్యుడు దీనిని నిర్ధారించి, చికిత్స విధానం సూచిస్తారు.

సాధారణంగా ఉదయంపూట రక్తంలో గ్లూకోజు మట్టం తక్కువగా, అన్నం తిన్న తర్వాత ఎక్కువగా వుంటుంది. దీనికి చికిత్స సమయం తీసుకున్నా సులభం. వైద్యుడు, రోగి కలిసి కృషి చేస్తే, సులువుగా తగ్గుతుంది.

ఆహారం నియమాలతోపాటు దేహ పరిశ్రమకూడా చికిత్సకు ఉపకరిస్తుంది. మధుమేహ ప్రతిపక్షం జీవితం రెండు మూడు మైళ్ళు నడవాలి. పొట్ట నిండా తినకూడదు; అతిగా నిదిరించకూడదు. నియమిత ఆహారం, నడక, ముఖ్యమైనది.

వ్యాధి నిరోధానికి 'ఇన్సులిన్' ఒక అవసర పదార్థం. క్లోమగ్రంథిలో వుండే 'ఐలెట్స్ ఆఫ్ లాంగర్ హాన్స్' నుంచి ఇది ఉత్పత్తి అవుతుంది. అది మధుమేహానికి తగినంత దొరకటం దుర్లభం. ఇన్సులిన్ తగ్గితే, చక్కెర స్థాయి పెరుగుతుంది. అందువల్ల దీన్ని బయటనుంచి ఇవ్వాలి ఇంజక్షన్ల ద్వారా ఇస్తారు. వ్యాధి తీవ్ర తరమైతే, ఇన్సులిన్ మాత్రలద్వారా కూడా ఇస్తుంటాము.

ఇన్సులిన్ తీసుకోగానే, వెంటనే తగినంత ఆహారం తీసుకోవాలి; కొంతసేపు వీలైతే తిరిగి తీసుకోవాలి. గర్భిణీస్త్రీలు ఇన్సులిన్ మాత్రలు వాడరాదు.

మనదేశంలో రెండుకోట్ల మంది మధుమేహవ్యాధికి గురైనట్లు ఒక సర్వేలో తేలింది. గ్రామీణులకంటే నగరవాసులే దీనికి ఎక్కువగా గురౌతున్నారు.

రోగులు ప్రాథమిక దశలోనే రక్త పరీక్ష చేయించి, క్రమం తప్పకుండా వైద్య సలహా పొందాలి. మందులు తీసుకుంటే మధుమేహం ప్రమాదకరమైన వ్యాధి కాదు; నిర్లక్ష్యం చేస్తేనే విషతుల్యమౌతుంది. రోగులు సాధ్యమైనంత వరకు తమ స్వంతపరిజ్ఞానం ఉపయోగించకుండా, డాక్టర్ ను సంప్రదించడం, సలహాలు పాటించడం అన్నిటికన్నా ముఖ్యం. —

సినిమా

(9వ పేజీ తరువాయి)

ఎందుకీ అర్జున, రామకృష్ణ హెగ్డేలు?

"మావళ్లలో గోపాలుడు" చిత్రం హిట్ అవడానికి హీరో అర్జున ఏమాత్రం కారకుడు కాదు కాని, అచిత్రం హిట్ అవడంతో ఎందరోనిర్మాతలు అర్జునను బుక్ చేసుకున్నారు. అర్జున చెప్పిన కథలు విన్నాకే సినిమా ఒప్పుకునే మనిషి కావటంతో మహానగరంలో తమ చిత్రాలకు ఫైనాన్స్ దొరకడం కష్టమైంది నిర్మాతలకు; అందువల్ల కొందరు నిర్మాతలు కవిగా రామకృష్ణ హెగ్డే అనే కన్నడిగ యువకుని ఓగుపుత చేసుకున్నారు అతన్ని ఎవరు ఎవరుముందుగురు ఫ్రేములు బుక్ చేసి, షూటింగులు ప్రారంభించేశారు. ఇప్పుడు ఫ్యాదర్ వాల్యూ పున్న ఒకటి రెండు సంస్థల్లో అర్జున నటిస్తున్నాడు. లేకపోవడంతో మిగతావాటికి ఫైనాన్స్ రాలేదు; రామకృష్ణహెగ్డే ఒక దినపత్రికలో వచ్చిన మొదట ఇప్పుడున్నా—అతని చిత్రాలకు కూడా అప్పటికి ఫైనాన్స్ అవలేదు, ఇప్పుడు ఏమీ చేయడానికి తెలియని పరిస్థితిలో పడిపోయారు కొందరు నిర్మాతలు; ఎక్కువ పెంచి అమ్ముకోలేని 'మహానగరం'చిత్రం ఫ్లాప్ అవడంతో మరికొందరు పీకలోతున మునిగిపోయారు.

డిసెంబర్ 16 న రెండు భక్తిపూర్వక చిత్రాలు

డిసెంబర్ 26 న శ్రీ దత్తజయంతి. ఆనాడు రెండు భక్తిపూర్వకచిత్రాల విడుదల కానున్నాయి. ఒకటి "శ్రీ దత్తదర్శనము". దీనికి కమలాకర కామేశ్వరరావు దర్శకుడు. రెండవది "శ్రీ షిర్డిసాయిబాబా మహాత్మ్యం". ఇందులో విజయచందర్ సాయిబాబాగా చాలా చక్కగా నటించారట.

జిల్లా వార్తలు

(5వ పేజి తరువాయి)

మూర్తి అధ్యక్షత వహించగా దేవాం దేవస్థాన కళాశాలం నందితుడు శ్రీ బండి విశ్వనాథం నైతికవిలువలగురించి ఉపన్యసించారు. ఉపాధ్యాయులు 17, 18 తేదీ కార్యక్రమాలను నిర్వహించింది. 18 తేదీ సభకు డాక్టరు టి. దయాకరరెడ్డి అధ్యక్షత వహించగా ఒంగోలు శర్మ [illegible] అం రోవర్యావకుల డాక్టర్ అకొంది విశ్వనాథం ప్రసంగించారు. జిల్లాపరిషత్ శ్రీ బి. వెంగా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

పై సభలలో ఉపన్యసించినవారందరిని పాఠశాల వర్గంవారు దుశ్శాలువాలతో సత్కరించారు.

అల్లూరు డీలరు అక్రమం?

అల్లూరు గ్రామానికిచెందిన ఒక చౌకడిపో డీలరు, తనకు కేటాయించబడిన వర్తకులు బియ్యాన్ని లోనే అమ్మేసి వస్తున్నాడని ఆరోపించబడుతోంది. బియ్యంకూడా సరిగా వుండడం లేదని, ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదుచేసినా, తెలుగుదేశం స్థానిక నాయకుల వత్తిడి అడ్డంవేసి అడుకుంటున్నారట. మొన్న ఈ పొలంలో 10 బస్తాల బియ్యం దొంగతనంగా అమ్ముతుంటే, గ్రామస్తులే పట్టుకుని, అధికారులకు అప్పచెప్పారట. కనీసం ఇప్పటికైనా ఈ అక్రమాలకు కలెక్టర్ పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జాయింట్ కలెక్టర్ శ్రీ దయాదాస్ దీనిపైన దృష్టి పెట్టారు. అయితే దృష్టికి తీసుకపోయారా ఈ విషయం?

హత్యానేరం కొట్టివేత

[illegible] తేది బుచ్చి ఐన్ ప్రాంతంలో జరిగిన షేక్ ఆహ్మద్ హత్యకేసులో షేక్ - ఇబ్రహీం, షేక్ ఆల్వార్ సాహెబ్ అనే నిందితులను నెల్లూరు జిల్లా సెషన్సు జడ్జి శ్రీ [illegible] నిర్దోషులుగా తీర్పుచెప్పారు.

ఈ కేసులో ముద్దాయిల తరఫున పొన్నపోలు వేణుగోపాలరెడ్డి, సుధాకరరెడ్డి వాదించారు.

కంటేపల్లి వైద్యశిబిరం

నెల్లూరు తాలూకా కంటేపల్లిలో 1 తేది ఉదయం [illegible] ఒక ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తుంది. దగ్గు, జలుబు, [illegible] రోగాలకు చికిత్సచేస్తారు, రోగులను తప్పక పిలుస్తున్నారు. [illegible]

మామిడిపూడిలో సైకిల్ దొరికింది!

ఇందుకూరుపేట తాలూకా మామిడిపూడిలో 20 తేది రాత్రి ఎవరో ఒక సైకిల్ విడిచిపెట్టి వెళ్ళారట. అదిప్పుడు సర్పంచ్ శ్రీ ఎం. కృష్ణారెడ్డి దగ్గర వుంది. ఎవరో గుర్తులు చెప్పి తీసుకొని వచ్చునంటున్నారాయన.

పాటూరు విద్యార్థులు

పాటూరు ఎలిమెంటరీ స్కూలుకు చెందిన నలుగురు విద్యార్థులు గుజరాత్ రాష్ట్ర ప్రదేశ పరిషత్ పరీక్షలో [illegible] హెడ్మాస్టర్ శ్రీ [illegible] సంతోషం తెలిపారు. [illegible] రెడ్డి శ్రీహరి, [illegible] శ్రీనివాసులు, [illegible] సురేష్.

బ్రాహ్మణక్రాక అరుంధతీయులకు అన్యాయం

కావలి తాలూకా బ్రాహ్మణక్రాక అగ్రహారానికి చెందిన అరుంధతీయులు, అక్కడి స్థలాలు [illegible] ప్రయత్నిస్తుంటే, స్థానిక తెలుగుదేశం నాయకులు అడ్డుకుంటున్నారట-పాపం వారు ఎటో అటో వుంటున్నారు.

60 కుటుంబాల అరుంధతీయులు, ప్రస్తుత ఊరికిదూరంగా పొలాల్లో కాపురముంటున్నారట. వారికి రావలసిన దారి లేదు. చాలా గ్రామాలనుండి తమకు వేరే దగ్గర స్థలాలు ఇవ్వమని, లేదా దారి సౌకర్యం కల్పించమని కన్పడిన నాయకుల, అధికారులకు మొరపెట్టుకుంటున్నారట. కాని ఫలితం కన్పించలేదట. ఇటీవల జాయింట్ కలెక్టర్ శ్రీ దయాదాస్ వీరిగోడు విని కదిలించి, దారి మంజూరు చేశారట. అంతే అక్కడ రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి గారి గ్రామం.

మాకు స్థలాలివ్వకుండా, వెంటే [illegible] మేమెట్లా బతకాలి అంటున్నారు అరుంధతీయులు. అయ్యా రెవిన్యూమంత్రిగారూ - అన్నగారేమో పేదలఋణం చేస్తున్నారు. తమరైనా వీరిల్లా వారికిన్యాయం చేయరం గనుకా?

—

జనవాణి

(8 వ పేజి తరువాయి)

గరికే, [illegible] రోగులకు [illegible] నెలలు, వాగులపైనే [illegible],

నెల్లూరు —కె. వి. రామనరెడ్డి

ఎ. సి. నగర్‌లో దొంగల బెడద

నెల్లూరుటౌనుకు చెందిన ఎ. సి. నగరులో ఈమధ్య దొంగల బెడద ఎక్కువైపోయింది. రాత్రిళ్లు వీధిలైట్లు సరిగా వెలగడంలేదు. చీకటిమాటున దొంగలు ఇష్టంవచ్చిన ఇళ్లలో దూరుతున్నారు. దొంగతనాలగురించి ఫిర్యాదు చేయడమేగాని, దొంగసొత్తు ఆచూకీ తీసినపాపాన పోవడంలేదు.

పోలీసులు రాత్రిపూట యీ ప్రాంతంలో గస్తీ ఎక్కువచేసి, మున్సిపల్ దొంగల బారినుండి కాపాడాలని మనవి.

నెల్లూరు —చోరీపీడిత పౌరులు

కలెక్టర్‌కు కృతజ్ఞత

ఈ నెల 16, 17 తేదులలో జిల్లాను [illegible] తుఫానువల్ల మాకోట తీరప్రాంతవాసుల తరఫున కలెక్టర్ శ్రీ అన్వర్ హుసేన్ తీసుకున్న ముందుజాగ్రత్త చర్యలు అభినందనీయమైనవి. ఎప్పటికప్పుడు మాకు వాతావరణ పరిస్థితి తెలియజేసి, దైర్యం చెప్పిన కలెక్టర్‌గారికి మా కృతజ్ఞతలు.

ఇసుకపల్లె —చెట్లూరు గోవిందరాజన్

పందూరు తపాలా ఫిర్యాదు

పందూరు గ్రామానికి తపాలా సక్రమంగా చేరడంలేదు. నెల్లూరులో 11 తేది పోస్టు చేయబడిన కార్డు మాకు 19 తేది చేరింది. ప్రస్తుతం ఓడిరాలా పోస్టు ఆఫీసుద్వారా మాకు ఉత్తరాలు వస్తున్నాయి. [illegible] కనుక, నాయుడుపేట పోస్టాఫీసు నుండి మాకు తపాలా పంపాలి. ప్రయోజనం లేకపోయింది. ఉన్నతాధికారులైనా, ఈ అన్యాయం చివారించాలని మనవి.

—ఎస్. శ్యామసుందరరెడ్డి

పందూరు

— —

మేము-మీరు

(8వ పేజి తరువాయి)

ముఖంచూపిసర్వారా? జిల్లా అభివృద్ధి అంటే ఆయనకు ఎంత నిర్లక్ష్యం?

చిల్లకూరు మండలాధికారి ఐదేకే, కలెక్టర్ను రెండు నెలలు పిలిచిందానికి తీరిక లేదు, మంత్రిగారికి స్వస్థానద్యాం చెయ్యడానికి, అక్కడి వచీసాట విచారించడానికి తీరికలేదంటే పొమ్మగలమా?

రైతాంగ ఉద్యమంలో, ఆ తర్వాత అసెంబ్లీ ప్రతిపక్షనాయకుడుగా ప్రజాసమస్యలను నిర్భయంగా ప్రతిఘటించిన ప్రభుత్వాలను ఎదుర్కొన్న నాయకుని రెవిన్యూమంత్రి [illegible] అపహాస్యం పాలౌతున్నదంటే శ్రీనివాసులురెడ్డి గారికి ఎంతలేదా? అధికారం మనిషిని ఎంత దిగజారుస్తుంది?

గూడూరు —ఎ. రాజగోపాలరెడ్డి

— —



Edited, Printed & Published by N. Sree Ramamurthy, Printed at The Zamin Ryot Press Thipparajuvari Street, ellore (A. P.)